• అక్షర యోధుడికి అశ్రునివాళి

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావుకు జిల్లావ్యాప్తంగా నివాళులర్పించారు. శనివారం తెల్లవారుజామున ఆయన హైదరాబాద్‌లో మృతిచెందడంతో స్వగ్రామమైన కృష్ణాజిల్లా పెదపారుపూడిలో విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామస్థులు రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లావ్యాప్తంగా పలుచోట్ల సంతాప కార్యక్రమాలు జరిగాయి. - 6లో..



మేధా టవర్స్ పక్కన స్థలంలో ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్లు బాలాజీ, దిల్లీరావు



ప్రమాణస్వీకార ఏర్పాట్లు

చకచకా

- కేసరపల్లిలోని మేధా టవర్స్ పక్కన సభాస్థలి
- చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

గన్నవరం, జూన్ 8 : చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఈనెల 12న గన్నవరం మండలంలోని కేసరపల్లి మేధా టవర్స్ పక్కన జరిగే సభాస్థలిని సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర రవాణా, రహదారులు, భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న, అడిషనల్ డైరెక్టర్ జనరల్ (శాంతిభద్రతలు) బాగ్చి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, దిల్లీరావు, ఐజీలు అశోక్ కుమార్, రాజశేఖర్‌బాబు, ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, సీపీ రామకృష్ణ ఏర్పాట్లను పరిశీలించారు. సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలు, ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల, జాతీయ రహదారి పక్కనే ఉన్న మేధా టవర్స్ వెళ్లే రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయంలోకి వెళ్లేందుకు నిర్మిస్తున్న కొత్త రోడ్డును పరిశీలించారు. ఎక్స్‌కవేటర్లతో ముళ్ల పొదలు తొలగించడంతో పాటు చదును చేయించారు. మేధా టవర్స్ పైకి వెళ్లి అక్కడి నుంచి బహిరంగ సభా ప్రదేశాన్ని పరిశీలించారు. రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. గన్నవరం విమానాశ్రయం సందర్శించి అక్కడ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. కేసరపల్లిలోని పెట్రోల్ బంకు వద్ద పార్కింగ్ ప్రదేశాన్ని కూడా చూశారు. ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్‌లు గీతాంజలి శర్మ, సంపత్‌కుమార్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఐజీ గోపీనాథ్‌శెట్టి, విజయవాడ డీసీపీ ఆదిరాజు ఎస్.రానా, విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్‌కే రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీలు సత్యనారాయణరాజు, పరుచూరి అశోక్‌బాబు, బూరగడ్డ వేదవ్యాస్, కిలారు రాజేశ్, ఏఎంసీ మాజీ చైర్మన్ పొట్లూరి బసవరావు, టీడీపీ నేతలు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న తదితరులు శనివారం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బయటపడుతున్న బదిలీలలు



మాజీమంత్రి బొత్స సిఫార్సు లేఖల బదిలీలకు బ్రేక్

- నిలిచిన టీచర్ల సిఫార్సు బదిలీలు.. బయటపడిన అవినీతి
- ఒక్కో బదిలీకి రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వసూలు

తీగ లాగితే డొంకంతా కదిలినట్టు.. మాజీమంత్రి బొత్స సత్యనారాయణ పేషీ నుంచి గత ప్రభుత్వం విడుదల చేసిన టీచర్ల బదిలీల సిఫార్సు లేఖల కథంతా ఒక్కొక్కటిగా బయటపడుతోంది. వెబ్ కౌన్సెలింగ్‌తో సంబంధం లేకుండా చేసిన ఈ బదిలీలకు ప్రస్తుత ప్రభుత్వం బ్రేక్ వేయటంతో బొత్స పేషీలో రూ.లక్షలు ముట్టజెప్పి సిఫార్సు లేఖలు తెచ్చుకున్నవారు కంగుతిన్నారు. ఈ బదిలీల కోసం ఒక్కొక్కరు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల మేర చెల్లించారని, ఈ మొత్తం తంతులో ఇద్దరు యూనియన్ నాయకుల హస్తం ఉందనే విషయాలు ఇప్పుడు ఉమ్మడి కృష్ణాజిల్లా టీచర్ల బదిలీల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

- విజయవాడలో చక్రం తిప్పిన ఇద్దరు యూనియన్ నేతలు
- డీఈవో కార్యాలయానికీ అందిన ముడుపులు
- జిల్లాలో తొలి విడతలో 90 మంది, మలివిడతలో 50 మంది బదిలీ
- కొత్త ప్రభుత్వ నిర్ణయంతో సిఫార్సు టీచర్లకు షాక్

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : టీచర్ల సాధారణ బదిలీల్లో భాగంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో 2023-జూన్‌లో 3వేల మంది టీచర్లను వెబ్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు, టీచర్ల నిష్పత్తిని ఆధారంగా చేసుకుని, జీవో నెంబరు 117 ప్రకారం ఈ బదిలీలు నిర్వహించారు. ఈ సమయంలో హెచ్‌ఆర్‌ఏ అధికంగా వచ్చే కీలక ప్రాంతాల్లోని పాఠశాలల్లో కొన్ని పోస్టులను ప్రభుత్వ ఆదేశాల మేరకు డీఈవో కార్యాలయ అధికారులు బ్లాక్‌లో పెట్టారు. వీటిని పక్కనపెట్టి ఖాళీ చూపిన పాఠశాలల్లోకి టీచర్లను బదిలీ చేశారు. దీనిప్రకారం సీనియారిటీ ఉన్న టీచర్లు సైతం 100 నుంచి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాల్లోని పాఠశాలలకు బదిలీపై వెళ్లాల్సి వచ్చింది. ఈ ప్రక్రియపై ఉపాధ్యాయ సంఘాల నాయకులు అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తం చేసినా ఎవరూ పట్టించుకోలేదు.

బొత్స పేషీ నుంచి సిఫార్సు లేఖలు

బదిలీల ప్రక్రియ ముగిసిన అనంతరం ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు ఇచ్చిన సిఫార్సు లేఖలను బయటకు తీశారు. వాటిని ఆధారంగా చేసుకుని విద్యాశాఖ మాజీమంత్రి బొత్స సత్యనారాయణ పేషీ నుంచి బదిలీలు మొదలుపెట్టారు. గత ఆగస్టు నుంచి డిసెంబరు వరకు మంత్రి పేషీ నుంచి ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 90 మంది వరకు టీచర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరిలో కొంతమందికి పోస్టింగ్ ఇచ్చి, ఏప్రిల్‌లో రిలీవ్ కావాలని చెప్పారు. మరికొంతమందికి బదిలీ ఉత్తర్వులు ఇవ్వకుండా డీఈవో కార్యాలయ అధికారులు జాప్యం చేశారు. ఈలోగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో వీరికి కేటాయించిన పాఠశాలల్లో చేరినట్లుగా చూపడానికి అవకాశం లేకుండా పోయింది. గత జనవరి, ఫిబ్రవరిలో జిల్లాలోని 50 మంది టీచర్లు బొత్స పేషీ నుంచి సిఫార్సు లేఖలు తెచ్చుకున్నారు. కోడ్ అమల్లోకి రావడంతో వీరందరికీ డీఈవో కార్యాలయం నుంచి ఉత్తర్వులు రాలేదు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం ఏర్పడటంతో కొంతమంది ఎమ్మెల్సీలు గత ప్రభుత్వంలో బొత్స పేషీ నుంచి విడుదలైన టీచర్ల సిఫార్సు బదిలీలను నిలిపేసేలా తెరవెనుక చక్రం తిప్పారు. దీంతో ప్రస్తుతం వీటికి బ్రేక్ పడింది. గత ఆగస్టు నుంచి విడతలవారీగా విడుదలైన సిఫార్సు బదిలీలను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.

తెరవెనుక ఇద్దరు యూనియన్ నాయకులు

సిఫార్సు లేఖలతో జరిగిన బదిలీలపై ఉపాధ్యాయ సంఘాల నాయకుల్లో చాలామంది గుర్రుగానే ఉన్నారు. విజయవాడలో ఉండే ఒక యూనియన్ నాయకుడు.. బొత్స పేషీ నుంచి తెచ్చిన సిఫార్సు లేఖలతో 26 మంది టీచర్లను బదిలీ చేయించినట్లు చెప్పుకొంటు న్నారు. భీమవరంలో ఉద్యోగం చేస్తూ ఆన్‌డ్యూటీపై బొత్స కార్యాలయం వద్దే నిత్యం ఉండే మరో యూనియన్ నాయకుడు 90కి పైగా బదిలీ ఉత్తర్వులు తెచ్చినట్లు సమాచారం. వీరిద్దరూ ఒక్కో టీచర్ నుంచి రూ.5 లక్షల వరకూ వసూలు చేశారనే ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. అలాగే, డీఈవో కార్యాలయంలో పనిచేసే ఒక కీలక అధికారి తన మనుషుల ద్వారా ఒక్కొక్కరి నుంచి రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేయడం గమనార్హం. ఈ అంశంపై సదరు అధికారిని ఎవరైనా ప్రశ్నిస్తే ప్రభుత్వ బదిలీలకు సంబంధించి ఇంకా ఎలాంటి జాబితాలు రాలేదని తప్పించుకునే ధోరణిలో మాట్లాడుతున్నాడు. డీఈవో కార్యాలయంలోని అధికారులకు నగదు ముట్టజెప్పని ఆరుగురు టీచర్లకు సంబంధించిన సిఫార్సు బదిలీ లేఖలను మాత్రం పక్కనపెట్టారని సమాచారం. కోరుకున్న ప్రాంతంలో ఖాళీలు లేవని చెప్పిన వీరు.. డబ్బు ముట్టజెప్పిన వారికి మాత్రం పోస్టింగ్ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు.

మచిలీపట్నం, విజయవాడలోనే అధికం

మాజీమంత్రి బొత్స పేషీ నుంచి జారీ అయిన టీచర్ల బదిలీలకు సంబంధించిన సిఫార్సు లేఖలు అధికంగా అవనిగడ్డ, విజయవాడ, మచిలీపట్నం ప్రాంతాలకే ఇచ్చారు. విజయవాడ, మచిలీపట్నం ప్రాంతాల్లో పోస్టింగ్ తెచ్చుకుంటే హెచ్‌ఆర్‌ఏ అధికంగా వస్తుంది. పోస్టింగ్ కోసం చెల్లించిన నగదు నాలుగేళ్లలో హెచ్‌ఆర్‌ఏ రూపంలో వచ్చేస్తుందని చాలామంది ఆశించారు. పిల్లల చదువులతో పాటు అనారోగ్య సమస్యల కారణంగా ఆసుపత్రులకు దగ్గరగా ఉండాలని, ఇతరత్రా అవసరాలకు నగరాల్లోనే ఉండాల్సిన పరిస్థితి అని చెప్పి, డబ్బు ముట్టజెప్పి ఈ ఉత్తర్వులు తెచ్చుకున్నారు. అవనిగడ్డవైపు కూడా చాలామంది ఆసక్తి చూపించారు. ఇక్కడి డీఎస్సీ కోచింగ్ సెంటర్లలో అనధికారికంగా పనిచేసేందుకే టీచర్లు ఇలా చేశారనే వాదన వినిపిస్తోంది.



ఆక్రమిత స్థలాల్లోని షెడ్డును ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్న బాధితులు (ఇన్‌సెట్‌లో) నాని అక్రమాలు నశించాలంటూ నినాదాలు

విముక్తి..!

- గుడివాడలో కొడాలి నాని అక్రమాలకు బాధితుల చెక్
- వలివర్తిపాడులో గడ్డం గ్యాంగ్ ఆక్రమిత స్థలాల స్వాధీనం
- నాని అరాచకాలు నశించాలంటూ నినాదాలు

గుడివాడ, జూన్ 8 : గుడివాడ తన సొంత అడ్డా అని ఇన్నాళ్లూ విర్రవీగిన మాజీ ఎమ్మెల్యే కొడాలి నానీకి ఆయన బాధితులు షాక్ ఇచ్చారు. గడ్డం గ్యాంగ్ ఆక్రమించిన తమ భూములను శుక్రవారం తిరిగి స్వాధీనం చేసుకున్నారు. కొడాలి నాని అనుచరుడు, వైసీపీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ నేతృత్వంలోని గ్యాంగ్ గుడివాడ మండలం వలివర్తిపాడులోని రీసర్వే నెంబర్ 180 చైతన్యనగర్ హౌసింగ్ సొసైటీలోని 66 మందికి చెందిన ప్లాట్లను కబ్జా చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అధికార మార్పిడి జరగడం, నాని ఘోరంగా ఓడిపోవడంతో గడ్డం గ్యాంగ్ ఆక్రమిత స్థలాల నుంచి వారంతా వైదొలుగుతున్నారు. దీంతో బాధితులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని, ఆక్రమిత స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును సంప్రదించి తమ నిర్ణయాన్ని వ్యక్తపరిచారు. శనివారం రెండు ఎక్స్‌కవేటర్లతో బాధితులు తమ ప్లాట్ల వద్దకు చేరారు. తొమ్మిది ఎకరాల కంచెను తొలగించారు. అక్కడ ఉన్న షెడ్డును కూల్చివేశారు. అనంతరం కొడాలి నాని అరాచకం నశించాలంటూ నినాదాలు చేశారు.

న్యాయం గెలిచింది.. : బాధితులు

తమ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కొనుక్కున్న భూమిని నాని తన అనుచరులతో కబ్జా చేశాడని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములను కబ్జాకోరుల నుంచి కాపాడాలని రెవెన్యూ, పోలీసుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండాపోయిందన్నారు. న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించామన్నారు. భూమిపై ఆశలు వదులుకున్న వేళ ఎన్నికల్లో నాని ఘోరంగా ఓడిపోవడం, టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తమకు న్యాయం చేశారని హర్షం వ్యక్తం చేశారు. కొడాలి నాని రాజకీయాల్లోకి రాకుండా చూసుకుంటామని, ఇలాంటి కబ్జాకోరుల వల్ల ఎంతో మంది పేద, మధ్యతరగతి వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

పోస్టింగ్‌ల కోసం పైరవీలు



పోలీసు శాఖలో ఊపందుకున్న ప్రయత్నాలు

ప్రభుత్వం ఇలా మారిందో లేదో.. పోస్టింగ్‌ల కోసం పైరవీలు అలా ఊపందుకున్నాయి. పోలీసు శాఖలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీట్లలో కూర్చునేందుకు ఇన్‌స్పెక్టర్లు తెగ పోటీపడుతున్నారు. ప్రభుత్వం ఇంకా కొలువు తీరకుండానే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎన్నికైన ఎమ్మెల్యే అభ్యర్థులను కలిసి ప్రతిపాదనలు ఇచ్చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వెల్లడి కావడానికి ముందే కొందరు ప్రయత్నించేయడం విడ్డూరం. ఇక ఫలితాలు వచ్చాక ప్రయత్నాలు మరింత ముమ్మరమయ్యాయి. ప్రస్తుతం రెండు జిల్లాల్లో పనిచేస్తున్న వారితో పాటు ఎన్నికలకు ముందు పొరుగు జిల్లాలకు బదిలీ అయినవారూ అటూ, ఇటూ మారాలని చూస్తున్నారు.

- ఎస్‌హెచ్‌వో పోస్టింగ్ కోసం ముమ్మర యత్నాలు
- కొత్త ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకుని ప్రతిపాదనలు
- పొరుగు జిల్లాల నుంచి ఇక్కడకు రావడానికి తహతహ
- ఇక్కడి నుంచి పొరుగు జిల్లాలకు వెళ్లేవారు కూడా..

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : ఉమ్మడి కృష్ణాజిల్లాలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలను ఎన్నికల కోడ్ రావడానికి ముందే బదిలీ చేశారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్, కృష్ణాజిల్లాలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలను ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలకు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న వారిని కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ కమిషనరేట్‌కు బదిలీ చేశారు. అయితే, ఎన్నికల బదిలీలు కావడంతో ఉభయగోదావరి జిల్లాల నుంచి వచ్చిన ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు ఇక్కడ పనిచేయడానికి అంతగా ఆసక్తి చూపడం లేదు. కొంతమంది మాత్రం పిల్లల విద్యాభ్యాసం రీత్యా ఇక్కడే ఉండాలనుకుంటున్నారు.

అక్కడి నుంచి ఇక్కడికి వచ్చేందుకు..

కాగా, సుదీర్ఘకాలం ఉమ్మడి కృష్ణాజిల్లాలో పనిచేసి, బదిలీపై పొరుగు జిల్లాలకు వెళ్లిన ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు మళ్లీ ఇక్కడికి రావాలని చూస్తున్నారు. ఫలితాలు వెలువడిన నాటి నుంచి ఆరా తీయడం మొదలుపెట్టారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్, కృష్ణాజిల్లాలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలకు ఫోన్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రదేశాల్లో పనిచేస్తారా, వెళ్లిపోతారా అని అడుగుతున్నారు. మూడేళ్లు, అంతకు పైగా పనిచేసిన ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐల సర్వీసు మొత్తం ఉమ్మడి కృష్ణాజిల్లాలోనే సాగింది. దీంతో అక్కడి నుంచి ఇక్కడికి బదిలీపై రావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న వారిని ఒప్పించుకుంటే పరస్పర అంగీకారంతో బదిలీ చేయించుకోవచ్చని భావిస్తున్నారు. ఇక్కడికి వచ్చాక స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీట్లలో కూర్చోడానికి, రాజకీయ నేతలను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నాలు చేయాలని చూస్తున్నారు. తమకు పరిచయం ఉన్న నేతలను మధ్యవర్తులుగా పెట్టుకుని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే అభ్యర్థులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. అదే సమయంలో పోస్టింగ్‌ల విషయాన్ని నేతల చెవిలో వేస్తున్నారు.

ఎస్‌హెచ్‌వోలుగా వచ్చేందుకు..

వైసీపీ అధికారంలో ఉండగా, పోలీస్ కమిషనర్, జిల్లా ఎస్పీతో సంబంధం లేకుండా ఇన్‌స్పెక్టర్లకు పోస్టింగ్‌లు ఇచ్చేవారు. డీజీపీ కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చిన ఇన్‌స్పెక్టర్‌కు కమిషనర్, ఎస్పీలే స్టేషన్ కేటాయించేవారు. వైసీపీ పాలనలో ఎస్‌హెచ్‌వోలుగా పనిచేసిన ఇన్‌స్పెక్టర్లు.. ఇప్పుడు తిరిగి ఆ పోస్టుల్లో కూర్చోవాలని భావిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం కొంతమందిని ఇతర జిల్లాలకు బదిలీ చేసినా 'స్థానిక' అవగాహన ముసుగులో మూడేళ్లు పూర్తయిన ఇన్‌స్పెక్టర్లు కమిషనరేట్, జిల్లాలో ఉన్నారు. వారిని టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, ఎన్నికల విభాగం వంటి వాటిలో అధికారులు ఉపయోగించుకుంటున్నారు. మొన్నటి వరకు ఎస్‌హెచ్‌వోలుగా ఉన్నవారంతా ఇప్పుడు స్టేషన్ల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. అధికారులతో మాట్లాడే అవకాశం ఉన్నప్పుడల్లా ఆశ పడిన స్టేషన్ పేరును వారి చెవిన వేస్తున్నారు. ఈ ఇన్‌స్పెక్టర్ల, ఎస్‌ఐల ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి.

దుర్గమ్మ శిఖర స్వర్ణతాపడానికి భూరి విరాళాలు

6లో..



తెలుగు భాషకు వన్నె తెచ్చిన అక్షర యోధుడి కలం ఆగిపోయింది. తెలుగు పత్రికా రంగంలో సంచలనాలకు నాందిపలికిన ఓ మహాశక్తి మూగబోయింది. దేశంలోని దిగ్గజాలకే దిగ్గజం, అక్షర బ్రహ్మ, రామోజీ సంస్థల అధిపతి, ఈనాడు వ్యవస్థాపక సంపాదకుడు చెరుకూరి రామోజీ రావు మరణించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, అనేక వ్యాపార సంస్థలు, ప్రవాసాంధ్రులు, స్నేహితులు రామోజీ మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు పత్రికా రంగానికి ఆయన లేనిలోటు పూడ్చలేని దంటూ తమ బాధను వ్యక్తం చేస్తూ ఆయనకు ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.







పటమటలో రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గద్దె దంపతులు, అవనిగడ్డలో నివాళులర్పిస్తున్న మండలి బుద్ధప్రసాద్, రామోజీ స్నేహితుడు మిక్కిలినేని పాపారావు, మచిలీపట్నంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొల్లు రవీంద్ర,మాట్లాడుతున్న కొనకళ్ల

అక్షరయోధుడికి అశ్రునివాళి

రామోజీరావుకు ప్రజాప్రతినిధులు, నేతలు, సంస్థల సంతాపం

రామోజీ సేవలు మరువలేనివి: కొల్లు

మచిలీపట్నం టౌన్: తెలుగునాట అక్షర బ్రహ్మ, పద్మ విభూషణ్ చెరుకూరి రామోజీరావు పత్రికా రంగానికి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో రామోజీ చిత్రపటానికి కొల్లు రవీంద్ర, జనసేన ఇన్‌చార్జి బండి రామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

ఎంపీ వల్లభనేని సంతాపం

కష్టపడితే విజయాలు సునాయాసంగా లభిస్తాయని రామోజీరావు నిరూపించారని ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. శనివారం తన కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆయన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. సీపీఐ నేత మోదుమూడి రామారావు, యర్రంశెట్టి ఈశ్వరరావు రామోజీ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

మాజీ ఎంపీ కొనకళ్ల నివాళి

తెలుగువారి జీవితాల్లో పత్రిక, సినిమాలతో చెరుకూరి రామోజీరావు చెరగని ముద్ర వేశారని మాజీ ఎంపీ, టీడీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు అన్నారు. శనివారం టీడీపీ మచిలీపట్నం పార్లమెంటు కార్యాలయంలో ఆయన రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సుకర్లాబాద్‌లో జరిగిన రామోజీరావు సంతాప సభలో అంబటిపూడి సుబ్రహ్మణ్యం, ఫణికుమార్ పాల్గొన్నారు.

పత్రికారంగానికి తీరనిలోటు: మండలి

అవనిగడ్డ: రామోజీరావు మరణం పత్రికా రంగానికి తీరని లోటని, తెలుగుజాతి ఓ మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలో తన ఇంటి వద్ద రామోజీరావు చిత్రపటానికి టీడీపీ, జనసేన నేతలతో కలిసి ఆయన నివాళులర్పించారు. టీడీపీ నేతలు కొల్లూరి వెంకటేశ్వర రావు, బండే రాఘవ, మాచవరపు ఆదినారాయణ, బచ్చు రఘునాథ్, కర్రా సుధాకర్, జనసేన నేత గుడివాక శివరావు పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రుడి విచారం

చల్లపల్లి: విద్యార్థి దశ నుంచే రామోజీరావు కార్యదక్షత చూపేవారని రామోజీరావు చిన్ననాటి మిత్రుడు, కార్మిక నేత మిక్కిలినేని పాపారావు అన్నారు. శనివారం చల్లపల్లిలో రామోజీరావు మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. గుడివాడ కళాశాలలో ఆయన బీఎస్సీ, తాను బీఏ చదువుకున్నట్టు తెలిపారు. విద్యార్థి నేతగా రామోజీరావు చురుకుగా ఉండేవారని, ఈనాడుతో సహా అనేక సంస్థలు స్థాపించి వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి కల్పించి ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు.

వ్యక్తి కాదు.. మహాశక్తి: ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ: ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు వ్యక్తి కాదని మహాశక్తి అని, ఆయన మృతి తెలుగు భాషకు తీరని లోటని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. హైదరాబాద్ రామోజీ ఫిల్మ్‌సిటీలో ఉంచిన ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

రామోజీ మృతి బాధాకరం: రావి

రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చింది అన్న ఎన్టీఆర్, రామోజీరావులేనన్నారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, నేతలు పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు, రాష్ట్ర నేత రామినేని వెంకటకృష్ణ, కూటమి నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఏఎన్నార్ పాలకవర్గం సంతాపం

తమ కళాశాల పూర్వ విద్యార్థి చెరుకూరి రామోజీరావు మృతి తీరనిలోటని ఏఎన్నార్ కళాశాల పాలకవర్గ కార్యదర్శి కేఎస్ అప్పారావు అన్నారు. శనివారం స్థానిక కళాశాల ఆవరణలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. పాలకవర్గ అధ్యక్షుడు ఎల్ఆర్‌కే ప్రసాద్, ప్రిన్సిపాల్ డా.పి.జె.ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎమ్. శివనాద్, గ్రంథాలయాధికారి పద్మజ, సిబ్బంది పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి రామోజీ: చలసాని

హనుమాన్‌జంక్షన్ రూరల్: సవాళ్లను దీటుగా ఎదుర్కొని పత్రిక, వ్యాపారరంగంలో తిరుగులేని కీర్తిప్రతిష్టలతో పాటు వేలమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన మహోన్నతవ్యక్తి రామోజీరావు అని కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, రాష్ట్ర సాగునీటి సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ కొనియాడారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో ఉంచిన ఆయన పార్థివదేహాన్ని శనివారం వారు దర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులు, శైలజాకిరణ్‌ను పరామర్శించారు.

ప్రజల మనిషి రామోజీ: ఎమ్మెల్యే గద్దె

పటమట: ప్రభుత్వంలో ఎవరు అధికారంలో ఉన్నా రామోజీరావు మాత్రం ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై తన కలంతో సమాజానికి మంచి చేసిన అక్షరయోధుడని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మరణానికి పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఘనంగా నివాళులర్పించారు. రామోజీరావు చిత్రపటానికి గద్దె రామ్మోహన్, అనురాధ దంపతులు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. జెడ్పీ మాజీ చైర్మన్ అనురాధ మాట్లాడుతూ రామోజీరావు జీవితం సామాన్యుడికి ఆదర్శమన్నారు. కార్పొరేటర్లు పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్, శాయన బుజ్జి, చెన్నుపాటి గాంధీ, కోనేరు రాజేష్, మల్లెల రామకృష్ణ, హాజీ, చలసాని రమణ పాల్గొన్నారు.

బుద్ధా వెంకన్న సంతాపం

విద్యాధరపురం: ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు అకాల మరణానికి ఎంతగానో చింతిస్తున్నామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బుద్దా వెంకన్న అన్నారు. హైదరాబాద్‌లో శనివారం మృతిచెందిన రామోజీరావుకు ఆయన ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. రామోజీరావు మృతదేహాన్ని దర్శించి ఆయనకు ఘన నివాళులర్పించారు.

ఎమ్మెల్సీ పంచుమర్తి నివాళి

ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ రామోజీరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు సమర్పించారు. తెలుగు పత్రిక రంగానికి ఆయన చేసిన సేవలను ఆమె కొనియాడారు.

కళారంగానికి తీరనిలోటు: ఎంపీ చిన్ని

రామోజీరావు అక్షర యోధుడని ఆయన మరణం పత్రిక, కళారంగానికి తీరని లోటని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఒక ప్రకటనలో తెలిపారు. రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వెలిబుచ్చారు. రైతుబిడ్డగా జీవితాన్ని ప్రారంభించి పత్రికా రంగంలో తనకంటూ విశిష్ట స్థానాన్ని ఏర్పరచుకున్న రామోజీరావు కృష్ణాజిల్లాలో పుట్టిన విశిష్టవ్యక్తుల్లో ఒకరన్నారు.

తెలుగు దిగ్గజం రామోజీరావు: లగడపాటి

తెలుగు దిగ్గజం రామోజీరావు అంటూ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన మృతి తెలుగుజాతికి తీరని లోటన్నారు.

ఏపీ చాంబర్స్ నివాళులు

భారతీయ మీడియాలో రామోజీరావు ఒక ప్రముఖ వ్యక్తి అని ఏపీ చాంబర్స్ ఒక ప్రకటనలో నివాళులర్పించింది. పత్రికారంగంలో ఆయన కొత్త ప్రమాణాలను నెలకొల్పారన్నారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

తెలుగు వారి గుండెల్లో రామోజీ: బొండా

పాయకాపురం: తెలుగు జాతికి ఖ్యాతి తెచ్చిన రామోజీరావు ఈనాడు అధినేతగా, జర్నలిజంలో సరికొత్త పరవళ్లు సృష్టించి తెలుగువారి గుండెల్లో శాశ్వతస్థానం సంపాదించుకున్నారని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మొగల్రాజపురంలోని తన నివాసంలో శనివారం రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నవనీతం సాంబశివరావు, లుక్కా సాయిరాంగౌడ్, గంటా కృష్ణమోహన్, పరుచూరి ప్రసాద్, బెజ్జం జయపాల్ పాల్గొన్నారు.

దేశ పాత్రికేయానికి నష్టం: ఢిల్లీరావు

కృష్ణలంక: ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి తన మేధాశక్తి, విలువలతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకొన్న ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మరణం దేశ పాత్రికేయ రంగానికి నష్టమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. పత్రికా రంగంలో ఒక అనితర సాధ్యమైన మార్పుతో తెలుగు పాఠకులకు సరికొత్త అనుభూతిని కలిగించేలా ఈనాడు గ్రూప్ సంస్థలు నిర్వహిస్తున్న పత్రికల ద్వారా గతంలో ఎన్నడూలేని స్థాయిలో విజ్ఞాన ప్రపంచాన్ని ఆవిష్కరించారని గుర్తు చేశారు. రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ సంతాపం

ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.గోపాలనాయుడు, వైవీ ఈశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

ఆలిండియా లాయర్స్ యూనియన్ సంతాపం

రామోజీరావు మృతికి ఆలిండియా లాయర్స్ యూనియన్ తరఫున తమ సంతాపాన్ని తెలియజేస్తున్నట్టు ఆ కమిటీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు సప్పా రమేష్‌బాబు, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.కుమార్, నల్లూరి మాధవరావు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. స్థానిక వార్తలకు పెద్దపీట వేసి తెలుగు భాషాభివృద్ధికి గణనీయమైన కృషి చేసిన రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరనిలోటన్నారు.

దుబాయ్‌లో ప్రవాసీయుల నివాళులు

విజయవాడ: రామోజీరావు మృతికి దుబాయ్‌లో ఉంటున్న కృష్ణా జిల్లా తెలుగు ప్రజలు సంతాపం ప్రకటించారు. తెలుగు నేలకు రామోజీ చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఘంటసాలకు చెందిన ఎన్ఆర్ఐ, ఫార్చ్యూన్ ప్యాక్ ఈడీ వేమూరి రాజేష్ నేతృత్వంలో ప్రవాసాంధ్రులు దుబాయ్‌లోని స్థానిక తెలుగు రెస్టారెంట్‌లో రామోజీరావుకు నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నల్లూరి శేషయ్య, నార్ల శ్రీనివాసరావు, గుత్తా రవి, నిరంజన్, వాసు, శశి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు తాతయ్య, సౌమ్య నివాళులు

జగ్గయ్యపేట: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుకు శనివారం పట్టణంలో శ్రీరాం తాతయ్య నివాసంలో జగ్గయ్యపేట, నందిగామ ఎమ్మెల్యేలు శ్రీరాం తాతయ్య, తంగిరాల సౌమ్య రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పత్రికాధినేతగా, బహుముఖ వ్యాపారాలను సృష్టించిన పారిశ్రామిక వేత్తగా, తుది శ్వాస విడిచేవరకు ఉన్నత నైతిక విలువలను పాటించిన మహనీయుడని నివాళులర్పించారు. పార్టీ నేతలు కట్టా నరసింహారావు, శ్రీరాం సుబ్బారావు, జనసేన నేత కిశోర్ పాల్గొన్నారు.

నెట్టెం సంతాపం

రామోజీరావు మృతికి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం సంతాపం వ్యక్తం చేశారు. 5 దశాబ్దాల పాటు తన ఆశయాలు, లక్ష్యాలకు అను గుణంగా పత్రికను, సంస్థలను సిద్ధాంతానికి కట్టుబడి నడిపిన ఆదర్శ పురుషుడు రామోజిరావు అని నివాళులు అర్పించారు.






రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న చలసాని ఆంజనేయులు, ఆళ్ల గోపాలకృష్ణ, గుడివాడలో రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏఎన్నార్ కళాశాల సిబ్బంది, దుబాయ్‌లో రామోజీకి సంతాపం ప్రకటిస్తున్న కృష్ణాజిల్లా ప్రవాసాంధ్రులు, జగ్గయ్యపేటలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యేలు తాతయ్య, సౌమ్య తదితరులు

టీ-20లో పశ్చిమ, కృష్ణా జట్ల విజయం



విజయవాడ స్పోర్ట్సు, జూన్ 8: మూలపాడు ఏసీఏ క్రికెట్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఏసీఏ సెంట్రల్ జోన్ పురుషుల సీనియర్ టీ-20 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో పశ్చిమగోదావరి, కృష్ణా జట్లు ప్రత్యర్థి జట్లపై శనివారం జయకేతనం ఎగురవేశాయి. గుంటూరు,పశ్చిమ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత గుంటూరు బ్యాట్ పట్టి 18 ఓవర్లలో 85 పరుగులకు కుప్పకూలింది. సిద్దిక్ 23 పరుగులు అత్యధికం చేశాడు. పశ్చిమ బౌలర్ వర్మ 4 వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం 86 పరుగుల విజయలక్ష్యాన్ని పశ్చిమగోదావరి జట్టు 11.5 ఓవర్లలో 2 వికెట్లను కోల్పోయి అధిగమించింది. మునీష్ వర్మ 33 పరుగులతో సత్తా చాటాడు. రెండో మ్యాచ్ ప్రకాశం-కృష్ణా జట్ల మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం 20 ఓవర్లలో 145 పరుగులకు ఆలౌటయ్యింది. బ్యాటర్లు అభినవ్ 32, లేఖజ్‌రెడ్డి 31 పరుగులతో జట్టును ఆదుకున్నారు. కృష్ణా బౌలర్ వై.ప్రమోద్ 4 వికెట్లతో సత్తా చాటాడు. 146 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన కృష్ణా జట్టు 5 వికెట్లను కోల్పోయి 148 పరుగులను చేసింది. వి.విశాల్, వై. సందీప్ చెరి 34 పరుగుతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

ఐటీఐ కోర్సులో ప్రవేశానికి సోమవారంతో గడువు పూర్తి

భారతీనగర్, జూన్ 8: ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 2024-2025 విద్యా సంవత్సరానికి ఐటీఐ కోర్సుల్లో అడ్మిషన్స్ పొందుటకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఐటీఐ ప్రధానాధికారి, కన్వీనర్ ఎం.కనకారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చేరగల అభ్యర్థులు ఐటీఐ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో సోమవారం లోపు తమ దరఖాస్తులను పూర్తి చేసుకోవాలన్నారు. టెన్త్ పాస్ అయిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అప్పుల బాధతో ఆత్మహత్య!

- నా చావుకు కారణం జగనే అని సెల్ఫీ వీడియోలో రికార్డు

జి.కొండూరు, జూన్ 8: 'నా చావుకు కారణం జగన్మోహన్ రెడ్డే. నా కుటుంబాన్ని కాపాడే సీఎం చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదుకోవాలని' ఓ సెల్ఫీ వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం తెల్లదేవరపాడు గ్రామంలో శనివారం జరిగిన ఈ ఘటనను పోలీసులు వివరించారు. వారి కథనం ప్రకారం వేముల వీరేంద్ర (26) విద్యుత్‌శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తూ విజయవాడ వన్‌టౌన్‌లో విద్యుత్ మీటర్ల రీడింగ్స్ తీస్తుంటాడు. ఏడాది క్రితం గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన అరుణతో వివాహమైంది. విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో ఉంటున్నాడు. అప్పుల వాళ్లు ఇంటికొచ్చి గొడవ చేయడంతోనే ఇలా చేశాడని భార్య పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కొవిడ్ సమయంలో మృతుడి తల్లి మరణించడం, తర్వాత తండ్రి మరణించడంతో అతడు తీవ్ర మనోవేదనలో ఉన్నాడని, ఉద్యోగానికి చేసిన అప్పులు తీర్చే దారి లేక ఇలా చేశాడని ఒక కథనం వినిపిస్తుండగా, ఎన్నికల సమయంలో వైసీపీ తరుపున ఏదైనా బెట్టింగ్ కాసి అవి చెల్లించలేక పోవడం వల్ల లేక వైసీపీ ప్రభుత్వంలో అన్ని రకాల నిత్యావసరాలు వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటడంతో జగనే నా చావుకు కారణమని వీడియో చేశాడనే వాదన వినిపిస్తుంది. రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవాలని భావించిన వీరేంద్ర స్నేహితుడితో కలిసి ఈ ప్రాంతానికి వచ్చాడు. సెల్ఫీ వీడియో తీసిన అనంతరం రైలు కింద పడబోతుండగా స్నేహితుడు కాపాడి ఇంటికి ఫోన్ చేస్తుండగా అతడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. తెల్లదేవరపాడు సమీపంలోని ఓ మామిడి తోటలోకి వెళ్లి తాను వేసుకున్న చొక్కాతో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వీరేంద్ర ఆత్మహత్యకు అసలైన కారణాలు తెలియాల్సి ఉంది. మైలవరం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి
కట్టుదిట్టంగా ఏర్పాట్లు

- అధికారులతో ఆర్అండ్‌బీ ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న సమీక్ష



గన్నవరం, జూన్ 8: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టాలని ఆర్అండ్‌బీ శాఖ ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. గన్నవరం విమానాశ్రయంలో శనివారం కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర అదనపు డీజీ ఎస్.బాగ్చి, ఐజీలు రాజశేఖర్‌బాబు, అశోక్ కుమార్, సీపీ రామకృష్ణ, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, ఢిల్లీరావు, ఎస్పీ అద్నాన్ నయీం అస్మితో కలిసి ప్రమాణస్వీకార ఏర్పాట్లపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ప్రద్యుమ్న మాట్లాడుతూ ఈనెల 12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారన్నారు. నిర్వహణ కోసం కేసరపల్లి మేధా టవర్స్ పక్కనే ఉన్న స్థలాన్ని ఎంపిక చేశామన్నారు. ఈ ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీతో పాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు వస్తున్నారన్నారు. ఇందుకోసం ప్రధాన సభా ప్రాంగణాన్ని చదును చేసి ముళ్ల పొదలను తొలగించి పనులను పూర్తి చేయాలన్నారు. వేదిక, బారీకేడ్లు, బ్లాక్‌ల విభజన, పారిశుధ్య ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. వచ్చే ప్రముఖులకు వసతి, పాసుల ఏర్పాటు చేయాలన్నారు. అంతరాయం లేని విద్యుత్ సరఫరాతో పాటు వీధిదీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అతిథులకు, ప్రజలకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, భోజనం ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ప్రముఖులకు, ప్రజలకు, మీడియాకు అవసరమైన కుర్చీలు వేయాలన్నారు. ఎంపిక చేసిన లే అవుట్, గోకరాజు గంగరాజు స్థలం విమానాశ్రయం, వెటర్నరీ కళాశాల, మేధా టవర్స్ పెట్రోల్ బంక్ వద్ద పార్కింగ్ ప్రదేశాల నుంచి ప్రధాన సభకు చేరుకునేలా అప్రోచ్, రహదారులను సజావుగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాని, ముఖ్యమంత్రులు, గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రధాన సభా వేదిక వద్దకు రాకపోకలు, గవర్నర్ కాన్వాయ్ వచ్చేందుకు అడ్డంకులు లేకుండా పకడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వైద్య శిబిరంతో పాటు అవసరమైన మందులు, అంబులెన్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్లు గీతాంజలి శర్మ, సంపత్‌కుమార్, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్, డీఐజీ గోపీనాథ్ శెట్టి, డీసీపీ ఆదిరాజు ఎస్.రానా, విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్‌కె రెడ్డి, గుడివాడ ఆర్డీవో పద్మావతి పాల్గొన్నారు.

వైసీపీ నేతలు, కార్యకర్తలపై
దాడులు అరికట్టాలి

మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పేర్ని నాని, కొడాలి నాని

మచిలీపట్నం, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల కౌంటింగ్ అనంతరం జిల్లాలో వైసీపీ నేతలు, కార్యకర్తలపై టీడీపీ, జనసేన దాడులు చేస్తున్నారని, వాటిని అరికట్టేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్నినాని అన్నారు. పేర్నినాని కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన టీడీపీ ఎమ్మెల్యేల ప్రోత్సాహంతో జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేనకు చెందిన రౌడీషీటర్లు రెచ్చిపోతున్నారన్నారు. వైసీపీ కార్యకర్తలు, నేత ఇళ్లలోకి వెళ్లి దాడులు చేయడంతోపాటు సామగ్రిని ధ్వంసం చేస్తున్నారన్నారు. పైనుంచి వచ్చిన ఆదేశాలతో పోలీసులు మిన్నకుండిపోతున్నారన్నారు. ఈ అల్లర్లపై కేసులు కట్టవద్దని చంద్రబాబు డీజీపీకి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఎస్సైలను, సీఐలను, డీఎస్పీలను వీఆర్‌కు పంపుతామని రౌడీషీటర్లు బెదిరిస్తున్నారన్నారు. గొడుగుపేటలో వృద్ధురాలిపై రౌడీషీటర్ దాడి చేసి ఇంటిలోని సామగ్రి ధ్వంసం చేయగా స్థానిక వైసీపీ నేతలు సామాన్లు కొనుక్కోమని డబ్బులివ్వగటా మళ్లీ ధ్వంసం చేస్తామని బెదిరించారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. చిలకలపూడిలోని ఎన్టీఆర్ కాలనీలో ఒక పేద కుటుంబంపై దాడి చేశారన్నారు. రామానాయుడుపేటలో పోలీసులపై కుర్చీలతో దాడి చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. కౌంటింగ్ అనంతరం జిల్లాలో జరిగిన సంఘటనలపై హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శిస్తామన్నారు. జిల్లాలో వైసీపీ తరఫున పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థులంతా రెండురోజుల్లో ఎస్పీని కలిసి జిల్లాలో నెలకొన్న పరిస్థితులు వివరిస్తామన్నారు. అప్పటికీ చర్యలు తీసుకోకుంటే ప్రాణరక్షణకు వైసీపీ కార్యకర్తలు, నేతలు తిరగబడతారని, ప్రతి ఇంటిలోనూ కారం, కత్తిపీటలుంటాయన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. వైసీపీ తరఫున పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు ఈ సమావేశానికి వస్తుంటే జోగి రమేష్, కైలే అనిల్‌కుమార్‌ను రాకుండా పోలీసులు అడ్డుకున్నారన్నారు. సింహాద్రి రమేష్‌బాబు, ఉప్పాలరాము, పేర్ని కిట్టు పాల్గొన్నారు.

బై.. బై.. వైసీపీ... బై.. బై.. జగన్!

- జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు వైసీపీకి రాజీనామా

గవర్నర్‌పేట, జూన్ 8: జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, వైసీపీ సీనియర్ నేత దేరంగుల ఉదయ్ కిరణ్ వైసీపీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డికి మెయిల్‌లో పంపారు. శనివారం విజయవాడలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల్ని దారుణంగా మోసం చేస్తూ వచ్చిన జగన్మోహనరెడ్డికి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఘోర పరాభవం ఎదురు కావడం సబబేనన్నారు. మోసపూరిత పార్టీలో ఉండటం ఇష్టం లేక రాజీనామా చేస్తున్నానని, భవిష్యత్తు కార్యాచరణను త్వరలో ప్రకటిస్తానన్నారు.

వైసీపీ జిల్లా క్రైస్తవ విభాగం అధ్యక్షుడి రాజీనామా

మధురానగర్: వైసీపీ జిల్లా క్రైస్తవ విభాగం అధ్యక్షుడు రెవరెండ్ బందెల దయానందం శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావుకు పంపినట్టు తెలిపారు మధురానగర్‌లో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవులను ఓటు బ్యాంకుగా చూడటం, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేసి వేరే పథకాలకు మళ్లించడం బాధించిందన్నారు. తప్పు తెలుసుకుని మళ్లీ టీడీపీని బలోపేతంతో పాటు చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడానికి తనతో పాటు పాస్టర్ ఎస్.కిరణ్‌కుమార్, పాస్టర్ ప్రభాకర్‌రావు, పాస్టర్ పి.రబ్బునీ వస్తున్నారన్నారు.

కేడీసీసీబీ చైర్‌పర్సన్ రాజీనామా

విజయవాడ: కేడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి తన పదవికి శనివారం రాజీనామా చేశారు. ఈ లేఖను సహకార శాఖ కమిషనర్, జిల్లా రిజిస్ట్రార్‌కు పంపారు. వైసీపీ ఓటమితో ఆమె ఈ పదవికి రాజీనామా చేశారు.

దుర్గమ్మ శిఖర స్వర్ణతాపడానికి
రూ.30.27లక్షలకు పైగా విరాళాలు



సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఆశీర్వచనం అందజేస్తున్న అర్చకులు

వన్‌టౌన్, జూన్ 8: దుర్గగుడిలో అమ్మవారు కొలువైన ప్రధాన ఆలయ శిఖర కింది భాగం స్వర్ణ తాపడం నిమిత్తం ఏర్పాటు చేసిన డోనర్ సెల్‌కు ఇప్పటి వరకు రూ.30,27,434 విరాళంగా అందినట్టు ఈవో రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురానికి చెందిన జ్వాలాపురం శ్రీకాంత్ ఆయన కుటుంబసభ్యులు శనివారం ఆలయానికి విచ్చేసి శిఖర స్వర్ణతాపడానికి రూ.1,20,000 విరాళాన్ని ఈవో రామారావుకు అందజేశారు. దాతలకు అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఈవో అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

నిత్యాన్నదానానికి విరాళం

ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదానానికి కృష్ణాజిల్లా జి.కొండూరు మెయిన్ రోడ్డు ప్రాంతానికి చెందిన శనగవరపు ఆంజనేయశాస్త్రి దంపతులు రూ.1,00,010 ఈవో రామారావు ద్వారా విరాళాన్ని అందజేశారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈవో అమ్మవారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రం అందజేశారు.

దుర్గమ్మ సన్నిధిలో ప్రజాప్రతినిధులు

దుర్గమ్మ దేవస్థానంలో అమవారి దర్శనార్థం శనివారం పలువురు ప్రజాప్రతినిధులు విచ్చేశారు. అధికారులు వారికి మర్యాదలతో సాదర స్వాగతం పలుకగా వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అధికారులు వారికి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అమ్మవారిని దర్శించుకున్నారు.

సత్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

గవర్నర్‌పేట, జూన్ 8: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన ఆర్యవైశ్య విద్యార్థులను సన్మానించేందుకు వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆవోపా బ్యాంక్ మెన్ చాప్టర్ (హైదరాబాద్) సంస్థ అధ్యక్షుడు పీవీ రమణయ్య, సంస్థ విజయవాడ ప్రతినిధి, ఎక్స్‌రే అధ్యక్షుడు కొల్లూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసెట్, నీట్, జేఈఈ (అడ్వాన్స్) ప్రవేశ పరీక్షల్లో మొదటి వెయ్యి ర్యాంకుల వరకు సాధించిన వంద మంది ఆర్యవైశ్య విద్యార్థులకు స్వర్ణపతకం బహుకరించి, ఘనంగా సన్మానించనున్నట్టు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 20లోపు సంస్థ కార్యాలయానికి పంపాలని కోరారు. ఈనెల 30న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో ర్యాంకర్లను సన్మానిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు 94419 28528, 98481 21763 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	154, 163, 174
చికెన్ విత్ స్కిన్	300
చికెన్ స్కిన్‌లెస్	310

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.4.60

ఎన్డీఏ కూటమి విజయం - బాలల ఉత్సాహం

చినఓగిరాల (ఉయ్యూరు), జూన్ 8 : ఎన్డీఏ కూటమి విజయం చినఓగిరాల, వెంకటాపురం పరిధి బాలల్లో ఉత్సాహం నింపింది. టీడీపీ, జనసేన పార్టీల జెండాలు సైకిళ్లకు కట్టుకుని నినాదాలు చేస్తూ శనివారం బాలలు ఉత్సాహంగా ప్రదర్శన చేశారు. పిల్లల ఉత్సాహం చూసిన పెద్దలు భేష్ అని ప్రోత్సహించారు.





ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం

పెనమలూరు, జూన్ 8 : చరిత్రలో ఎన్నడూ లేని మెజారిటీ సాధించిన టీడీపీ కూటమి విజయానికి సంకేతంగా పెనమలూరు టీడీపీ శ్రేణులు శనివారం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. 161 సీట్లలో అఖండ విజయం సాధించడం, అరాచక వైసీపీ పాలనను అంతమొందించడం టీడీపీ కూటమికే చెల్లిందని గ్రామ టీడీపీ నాయకులు కిలారు వెంకటేశ్వరరావు (కిలారు రావు) పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్ ప్రసాద్, బొమ్మిడి అన్నపూర్ణ, పరిసె వెంకటస్వామి, షేక్ సైదులు, గూడవల్లి పూర్ణ, చిగురుపాటి శ్రీనివాసరావు, వనమాల అంజిబాబు, జనసేన నాయకులు వడ్డీ జీవా, వీరన్ పాల్గొన్నారు.

అమెరికాలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ లక్షల్లో మోసం

పెనమలూరు, జూన్ 8 : అమెరికాలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మాయమాటలు చెప్పి లక్షలు వసూలు చేసి ఉడాయించిన వ్యక్తిపై బాధితుల ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గన్నవరంలో ఉండే సాహిల్ పర్వేజ్ ఖాన్ అమెరికాలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ యనమలకుదురుకు చెందిన ఎండీ ఖాజావద్ద రూ. లక్ష, రజాక్ వద్ద రూ. రెండున్నర లక్షలు, గఫార్ వద్ద రూ. మూడు, బత్తుల నూకరత్నం వద్ద రూ. మూడు, అబ్దుల్ రజాక్ వద్ద రూ. నాలుగు , ఎస్కేరి జ్వానా వద్ద రూ. రెం డు లక్షలు వసూలు చేశాడు. ఇవి కాక శిక్షణ ఉంటుందని, దారి ఖర్చుల కింద ఒక్కొక్కరి దగ్గర ఆరు వేల చొప్పున వసూలు చేసి పరారయ్యాడు.

అన్నదాతకు అండగా నిలబడదాం

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూన్ 8 : ఆరుగాలం శ్రమించి పంట పండించే రైతులకు టీడీపీ కూటమి ప్రభుత్వం ద్వారా అండగా నిలబడదామని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడలోని యార్లగడ్డ నివాసంలో జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పొట్లూరి సీతారాం ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. దేశానికే అన్నదాతగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతలు ఇబ్బంది పడకుండా తన వంతుగా సహకారమందిస్తానని యార్లగడ్డ తెలిపారు. అదే విధంగా రైస్‌మిల్లర్స్ కూడా రైతులు ఇబ్బంది పడకుండా అండగా నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొట్లూరి రవి, పవన్‌కుమార్, పొట్లూరి రాము, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



యార్లగడ్డ వెంకట్రావును సత్కరిస్తున్న రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు



పోరంకి టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న బోడె ప్రసాద్

ఆగని అభినందనల హోరు

పెనమలూరు : టీడీపీ కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ అత్యధిక మెజారిటీతో గెలవగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి టీడీపీ శ్రేణులు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలుపుతూనే ఉన్నారు. గురువారంతో ఎన్నికల కోడ్ ముగియడంతో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పోరంకి టీడీపీ కార్యాలయానికి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అంగన్‌వాడీలు, రీసోర్సు పర్సన్లు శనివారం ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. టీడీపీ కృష్ణాజిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక బుజ్జి, టీడీపీ రెహమాన్‌లు శనివారం పోరంకి కార్యాలయంలో విజయోత్సవ వేడుక జరపగా బోడె ప్రసాద్ కేకును కోసి పంచిపెట్టారు.



ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దయాల

ఎమ్మెల్యేలు వర్ల, యార్లగడ్డకు అభినందన

హనుమాన్‌జంక్షన్, జూన్ 8: పామర్రు, గన్నవరం ఎమ్మెల్యేలుగా ఘన విజయం సాధించిన వర్ల కుమార్‌రాజా, యార్లగడ్డ వెంకట్రావులకు బాపులపాడు మండలం నుంచి పలువురు టీడీపీ, తెలుగు మహిళా నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. పామర్రు ఎమ్మెల్యేగా విజయం సాధించిన వర్లకుమార్ రాజాను పార్టీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, తెలుగు యువత నాయకుడు దయాల రాజీవ్ కాంత్ తదితరులు శనివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలియజేశారు. గన్నవరం ఎమ్మెల్యేగా గెలుపొందిన యార్లగడ్డ వెంకట్రావును తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి వడ్డిల్లి లక్ష్మి, తదితర తెలుగు మహిళా కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నారా లోకేశ్‌కు పలువురి శుభాకాంక్షలు

ఉయ్యూరు, జూన్ 8 : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో వైసీపీని కూకటి వేళ్లతో పెకిలించి, ఎన్డీఏ కూటమి, మంగళ గిరిలో అత్యధిక మెజారిటీతో విజయ దుందుబి మోగించిన సందర్భంగా చంద్రబాబు నాయుడు నివాసంలో శనివారం లోకేశ్‌ను కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



లోకేశ్‌ను సత్కరిస్తున్న రాజులపాటి ఫణి

గన్నవరం : సార్వత్రిక ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలుపొందిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం శనివారం కలసి దుశ్శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ముందు కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించాలని గన్నవరంలో జరిపిన అష్టోత్తర శతాదిక అష్టభైరవార్చన సుదర్శన యాగంలో పూజా కార్యక్రమాలు చేసినట్లు వివరించగా లోకేశ్ సూర్యంను అభినందించారు.



సూర్యంను అభినందిస్తున్న నారా లోకేశ్

రామోజీ జీవితం స్ఫూర్తిదాయకం

ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, జూన్ 8 : ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన వ్యక్తి కాదని, ఒక వ్యవస్థ అని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పోరంకి టీడీపీ కార్యాలయంలో దివంగత రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, మారుపూడి ధనకోటేశ్వరరావు, శొంఠి శివరాంప్రసాద్, పీతా గోపీచంద్, తుమ్మల రాంకుమార్, సుంకర రమేష్, మండవ జయదేవ్, దండమూడి చౌదరి, కిలారు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. యనమలకుదురులో జరిగిన కార్యక్రమంలో దివంగత రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించారు. పత్రికా రంగం, వ్యాపార రంగంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మొక్కపాటి శ్రీనివాస్, గంధం సురేష్, వీరాస్వామి, శొంఠి శివరాంప్రసాద్, ప్రసాద్, శేషు, కావటి బుజ్జి, భద్రి తదితరులు పాల్గొన్నారు. దివంగత రామోజీరావు చిత్రపటానికి పెనమలూరు టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణులు నివాళులర్పించారు. పత్రికా రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

రామోజీరావు యువతకు ఆదర్శమని టీడీపీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకరబాబు పేర్కొన్నారు. శనివారం కానూరు టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. పెదపులిపాకలో జరిగిన రామోజీరావు నివాళి సభలో ముసునూరి శ్రీనివాసరావు, ముసునూరి శ్రీధర్, గుంటూరు విశ్వేశ్వరరావు, అట్లూరి శివనాగేశ్వరరావు, పోలవరపు రామారావు, పోలవరపు నరేంద్ర కుమార్, ఆలపాటి మోహన్‌రావు, గుండిమెడ నాగమధు, గుంటూరు రామకోటేశ్వరరావు, మల్లిఖార్జునరావు, రాముడు, శ్రీనివాసరావు, బుజ్జి, పొట్లూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బోడె ప్రసాద్

నివాళులర్పించారు. రామోజీరావు సేవలను కొనియాడారు. నాయకులు సాయిరాం, తాతారావు, రవికుమార్, అరుణ, శ్రీనివాసరావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

యనమదల సుధాకర్, యార్లగడ్డ సత్యనారాయణ, వడ్లమూడి ఆంజనేయులు, కర్ర ప్రసాద్, ఆళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీకి యార్లగడ్డ ఘన నివాళి



రామోజీరావు పార్థీవదేహం వద్ద నివాళులర్పిస్తున్న యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం : పత్రిక రంగానికి ఎనలేని సేవలందించిన ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావును ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. రామోజీరావు పార్థీవదేహాన్ని హైదరాబాద్ వెళ్లి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి



రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైవీబీ

రామోజీరావుకు వైవీబీ నివాళి

ఉయ్యూరు : ఈనాడు సంస్థల అధినేత పద్మవిభూషణ్ రామోజీరావు మృతి అత్యంత బాధాకరమని మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఉయ్యూరులో తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రామోజీ జీవితం నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అజ్మతుల్లా, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఫణి, 10వ వార్డు కౌన్సిలర్ పల్యాల శ్రీనివాసరావు, బూరెల నరేశ్ తదితరులు పాల్గొని రామోజీకి నివాళులర్పించారు.

రైతాంగానికి తీరనిలోటు : చలసాని



బాపులపాడు టీడీపీ కార్యాలయంలో..

హనుమాన్‌జంక్షన్ : గ్రామీణ ప్రాంత రైతాంగానికి అవసరమైన పాడి పరిశ్రమ, వ్యవసాయ విజ్ఞానాన్ని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అందించిన అక్షరయోధుడు రామోజీరావు అని విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన రామోజీ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతికి చింతిస్తూ స్థానిక పాలశీతల కేంద్రంలో రామోజీ చిత్రపటం వద్ద చలసాని నివాళులర్పించారు. అనంతరం హైదరాబాద్ వెళ్లి రామోజీ పార్థీవదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

పత్రిక ద్వారా రాజకీయంగా ప్రజల్ని చైతన్యం చేసిన రామోజీరావు మరణం ఇటు పత్రిక రంగానికి, అటు సినీ రంగానికి తీరనిలోటని టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు అన్నారు. రామోజీ మరణానికి చింతిస్తూ శనివారం స్థానిక టీడీపీ మండల కార్యాలయంలో శ్రద్ధాంజలి ఘటించారు. రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండపనేని ఉమావర ప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, మూల్పూరి సాయికల్యాణి, అట్లూరి శ్రీనివాసరావు, కలపాల సూర్యనారాయణ, మొవ్వా వేణుగోపాల్, మండాది రవీంద్ర, చలసాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో శనివారం రామోజీ మృతికి సంతాపం తెలియజేశారు. ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ రామోజీ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు

ఎమ్మెల్యే గద్దెకు అభినందనల వెల్లువ

కృష్ణలంక, జూన్ 8 : మూడోసారి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌ను ఆయన కార్యాలయంలో కృష్ణలంకకు చెందిన తెలుగు యువత నాయకులు షాబుద్దీన్, పోడూరి పవన్, తవ్వా ప్రకాష్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. తాను ఇంతటి భారీ మెజార్టీతో ఘన విజయం సాధించడానికి కృష్ణలంకలోని టీడీపీ సీనియర్ నాయకులు కొడాలి సాయిబాబు, గొరిపర్తి నామేశ్వరరావు, రంగారావు, కొర్రా అప్పన్న, హాజీ, పొను మోలు లక్ష్మితో పాటు తెలుగు యువతకు చెందిన షాబుద్దీన్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు కీలకపాత్ర వహించారని గద్దె తెలిపారు.

రాణిగారితోట: 17, 18 డివిజన్ల టీడీపీ అధ్యక్షులు రాయి రంగమ్మ, వేముల దుర్గారావు శనివారం రాణిగారితోటలోని కోదండ రామాలయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భారతీనగర్: 4వ డివిజన్‌లోని శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీలోని పరిటాల ఓంకార కళ్యాణ మండపంలో కాలనీ వాసుల నేతృత్వంలో కొడాలి శ్రీనివాస్‌బాబు ఆధ్వర్యంలో తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు అభినందన సభ జరిగింది. అనంతరం గద్దెను కాలనీ వాసులు శాలువాతో సన్మానించారు. విజయవాడ పీపీగా కేశినేని శివనాథ్, తూర్పు ఎమ్మెల్యేగా గద్దె రామ్మోహన్ విజయం సాధించిన సందర్భంగా 4వ డివిజన్‌లోని వెటర్నరీ కాలనీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ ముఖ్య అతిథిగా హాజరై రామోజీరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



గద్దె రామ్మోహన్‌ను అభినందిస్తున్న టీడీపీ నేతలు

రేషన్ డీలర్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

పటమట: ప్రజా పంపిణీ వ్యవస్థలో డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రేషన్ డీలర్ల సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. తూర్పు నియోజకవర్గ రేషన్ డీలర్లు ఎమ్మెల్యే రామ్మోహన్‌ను శనివారం ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తమ సమస్యలను వివరించారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణం చేయగానే మరొకసారి చర్చిద్దామని రామ్మోహన్ స్పష్టం చేశారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	154, 163, 174
చికెన్ విత్ స్కిన్	300
చికెన్ స్కిన్‌లెస్	310

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.4.60

రాష్ట్ర అభివృద్ధికి కలసికట్టుగా పనిచేస్తాం : బండి రామకృష్ణ



అచ్చెన్నాయుడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న బండి రామకృష్ణ

మచిలీపట్నం టౌన్, జూన్ 8 : రాష్ట్రాభివృద్ధికి కలసికట్టుగా పనిచేస్తామని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ అన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడును శనివారం బండి రామకృష్ణ, ఎమ్మెల్యే కొల్లు రవీంద్ర కలిశారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ నేతృత్వంలో ఘన విజయం సాధించేందుకు కృషి చేసిన బండి రామకృష్ణ, కొల్లు రవీంద్రను అచ్చెన్నాయుడు అభినందించారు.



మునిసిపల్ హెడ్ వాటర్ వర్క్స్ వద్ద మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

తాగు, సాగునీటి సమస్య పరిష్కరిస్తాం

మచిలీపట్నం టౌన్, జూన్ 8 : కృష్ణాడెల్టాలో తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తీసుకునివస్తామని మచిలీపట్నం ఎమ్మెల్యే కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం హెడ్ వాటర్ వర్క్స్‌ను కొల్లు రవీంద్ర శనివారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, మునిసిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్‌తో కలిసి సందర్శించారు. తాగునీటి సరఫరాపై మునిపిపల్ కమిషన్ బాపిరాజు, డీఈ సాయిప్రసాద్‌లతో కొల్లు రవీంద్ర మాట్లాడారు. తాగునీటి సరఫరాలో అలసత్వం వహిస్తున్న అధికారులపై ఆగ్రహం వక్తం చేశారు. కుళాయిల్లో కలుషిత నీరు రావడంపై అధికారులను ప్రశ్నించారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, జోనల్ వారీగా పం పిగ్ చేసే విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులకు సూచించామన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించే లక్ష్యంతో పనిచేస్తామన్నారు. కార్పొరేటర్లు సమతాకీర్తి, చిత్తజల్లు నాగరాము, దింటకుర్తి సుధాకర్, అన్నం ఆనంద్, దేవరపల్లి అనిత, మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కాశీవిశ్వనాథం ఆయన వెంట ఉన్నారు.



నాగేశ్వరస్వామి సేవలో ఎమ్మెల్యే కాగిత

కృత్తివెన్ను : కూటమి ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం కాగిత కృష్ణప్రసాద్ శనివారం తొలిసారిగా మండలానికి వచ్చారు. కృత్తివెన్నులోని దుర్గాపార్వతీ సమేత నాగేశ్వరస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కాగితకు ఆలయ అధికారులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కాగిత దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి నాయకులు బాణసంచాకాల్చి విజయోత్సవం జరిపారు.



రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాగిత కృష్ణప్రసాద్



రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కుమార్‌రాజా, కల్పన



నాగాయలంకలో రామోజీరావుకు కొవ్వొత్తుల నివాళి అర్పిస్తున్న స్వర్ణలత

రామోజీరావు మృతి తీరని లోటు

• జిల్లా వ్యాప్తంగా ప్రముఖులు, పాత్రికేయులు, అభిమానుల నివాళి

మచిలీపట్నం టౌన్, జూన్ 8 : రామోజీరావు మృతి పత్రికా రంగానికి, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరని లోటని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి మునిసిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ తదితరులు నివాళులర్పించారు. పల్లపాటి సుబ్రహ్మణ్యం, బత్తిన దాసు, పి.వి. ఫణికుమార్, కట్టా అంజిబాబు, గోకుల శివ, యశ్వంత్‌వర్మ, ఎండి ఇలియాస్ పాషా పాల్గొన్నారు. కమ్మ సం క్షేమ సంఘం ఆధ్వర్యంలో రామోజీ చిత్రపటానికి సంఘ ప్రతినిధులు కోటేశ్వరరావు, వేమూరి బాలు తదితరులు నివాళులర్పించారు. రామోజీరావు మృతికి ఆకుల సతీష్, సురేష్ తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

పెడన : టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి బొడ్డు వేణుగోపాలరావు, యక్కల శ్యామలయ్య, వహబ్ ఖాన్, పరసా జితేంద్ర, ఎలిగట్ల ప్రసాద్, పులి రవీంద్రనాథ్, దాదా, దాసరి రాజారావు నివాళులర్పిం చారు. **పెడన రూరల్ :** రామోజీరావు మృతికి అర్జా నగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్, ఉమ్మడిశెట్టి శ్రీరామ్మూర్తి, గంధం గోపాలకృష్ణ సంతాపం తెలిపారు. **బంటుమిల్లి :** లక్ష్మీపురం సెంటర్‌లో రామోజీరావు చిత్రపటానికి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ నివాళులర్పిం చారు. విఠల్, కూనపరెడ్డి వీరబాబు, ప్రముఖ న్యాయ వాది సుజ్ఞానం సతీష్, యిల్లూరి లీలాకృష్ణ, జొన్నలగడ్డ కొండ, బొర్రా కాశీ, నజీర్, అంగర రంగనాథ్, నూర్, పాత్రికేయ మిత్రులు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. **కృత్తివెన్ను :** రామోజీరావు చిత్రపటానికి ఒడుగు తులసీరావు, పాశం నాగమల్లేశ్వరరావు, యాదం రెడ్డి కొండ, చిలుకూరి చంద్రశేఖర్, చేకూరి వెంకట్రావు, నడకుదిటి ఆంజనేయులు, రావూరి తాతాజీ, మాటూరి పెదబాబు తదితరులు నివాళులర్పించారు. **పామర్రు :** రామోజీరావు చిత్రపటానికి ఎమ్మెల్యే కుమార్ రాజా నివాళులర్పించారు. కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, వల్లూరిపల్లి గణేష్, తాడిశెట్టి నరేష్ పాల్గొన్నారు.



చల్లపల్లిలో నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు, అభిమానులు



బొళ్లపాడులో నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

చల్లపల్లి : టీడీపీ కార్యాలయం వద్ద రామోజీరావు చిత్రపటానికి ఎంపీపీ కోట విజయ రాధిక, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి రావి చిట్టి, నేతలు షేక్ నబీ ఘోరి, మోర్ల శివ, బోలెం నాగమణి, షేక్ సిలార్, అంబటి భువనేశ్వరరావు, రావి రాజేశ్వరరావు, కుంభా కృష్ణ, బెల్లంకొండ అర్జునరావు తదితరులు నివాళులర్పించారు. తెలుగు పత్రికా రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుని ఆదర్శప్రాయులుగా నిలిచిన రామోజీరావు మృతి తీరనిలోటని టీడీపీ నేత సజ్జా చలపతిరావు అన్నారు. **ఘంటసాల :** బొళ్లపాడు, తాడేపల్లి, కొడాలి గ్రామా ల్లో రామోజీరావు చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, బండి పరాత్పరరావు, అయినపూడి భాను ప్రకాష్, పరిశె చలపతి, గుత్తికొండ వరప్రసాద్, వెనిగళ్ల రామకృష్ణ ప్రసాద్, బెల్లంకొండ అమలేశ్వరరావు, గొర్రెపాటి వెంకట నరసింహారావు (చంటబ్బాయ్), యార్లగడ్డ వీరభద్రరావు, సూరపనేని శివరామప్రసాద్, కొడాలి లక్ష్మణ్ పాల్గొన్నారు. **పమిడిముక్కల :** రామోజీరావు చిత్రపటానికి మండల టీడీపీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, మర్రివాడ సర్పంచ్ ఫ్రాన్సిస్, పరసా సిల్విబాబు, మురాల అంకినీడు, గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు. రామోజీరావు మృతికి కపిలేశ్వరపురం టీడీపీ నాయకుడు తాతినేని రమేశ్ సంతాపం తెలియజేశారు. **నాగాయలంక :** రామోజీరావు మృతికి సంతాపం తెలుపుతూ నాగాయలంకలో కళాకారులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. తలశిల స్వర్ణలత మండవ బాలవర్ధిరావు, భవిరి రవి, చన్నగిరి లతామోహన్, తలశిల రఘుశేఖర్ తదితరులు పాల్గొన్నారు. నాగాయలంక సెంటర్‌లో కూటమి నాయకులు మెండు లక్ష్మణరావు, నాగాంజనేయులు, లతా మోహ న్, అంబటి శ్యాంప్రసాద్, తుంగల కోటేశ్వరరావు, తలశిల బుల్లియ్య చౌదరి తదితరులు రామోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. **మోపిదేవి :** రామోజీరావుకు చిత్రపటానికి నడకుదుటి జనార్దనరావు, రావి నాగేశ్వరరావు, నాదెళ్ల శరత్ చంద్రబాబు, డొకిపర్తి బాలకోటేశ్వరరావు, రావి రత్నగిరి, శేషగిరిరావు, పరుచూరి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, బళ్లా సీతారామప్రసాద్, కనకయ్య నివాళులర్పించారు. **కూచిపూడి :** మొవ్వలో రామోజీరావు సంతాప సభలో ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని నివాళులర్పించారు. లింగమనేని రామలింగేశ్వరరావు, నన్నపనేని వీరేంద్ర, తాతినేని పూర్ణచంద్రరావు, శ్రీకృష్ణ, రత్నగిరిరావు, నారాయణరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : డోకిపర్రులో రామోజీరావు చిత్రపటానికి గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరమాచనేని శివప్రసాద్, వీరమాచనేని రత్నాకర్, వెల్లంకి ఉమా శంకర్, శివా రెడ్డి, మురళీ కృష్ణ,శ్రీమన్నారాయణ, గజేంద్ర, నందకుమార్, నాని, బెనర్జీ, బుల్లయ్యకోటేశ్వరరావు పాల్గొన్నారు. **తోట్లవల్లూరు :** యాకమూరులో రామోజీరావు చిత్రపటానికి ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, మాజీ ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన నివాళులర్పించారు. శివరామ్‌ప్రసాద్, కృష్ణ సుమన్, చొప్పరపు సుబ్రహ్మణ్యం, శివశంకర్, పరశురామ్ పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన అందిస్తాం



కూచిపూడి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అవినీతి రహిత పాలన అందిస్తామని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తెలిపారు. కూటమి విజయం సాధించిన సందర్భంగా మొవ్వ మాజీ సర్పంచ్ మండవ బాలత్రిపుర సుందరి ఆధ్వర్యంలో 101 లీటర్ల ఆవు పాలతో ఎన్టీఆర్ విగ్రహానికి అభిషేకం చేశారు. కుమార్ రాజా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించటంతోపాటు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. మంత్రిపాలెంలోవాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. లింగమనేని రామలింగేశ్వరరావు, నన్నపనేని వీరేంద్ర, తాతినేని పూర్ణచంద్రరావు, మండవ శ్రీకృష్ణ, తాతా నారాయణరావు, మండవ రత్నగిరిరావు, మండవ కోటేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, మండవ వెంకట్రావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, వీరంకి తులసీదాసు, యద్దనపూడి రామశేఖర్, ఈడే నాగేశ్వరరావు, శీలం బాబురావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

గుడివాడ, జూన్ 8 : కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. భూనీలా సమేత వేంకటేశ్వరస్వామిని శనివారం ఆయన దర్శించుకున్నారు. తొలుత రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతో నాయకులు మొక్కులు తీర్చుకున్నారు. సంప్రదాయం ప్రకారం వెనిగండ్ల, మాజీ ఎమ్మెల్యే రావి వేంకటేశ్వరరావులకు ఆలయ మర్యాదలతో దేవదాయ శాఖ అధికారులు స్వాగతం పలికారు. 31వ వార్డు టిడిపి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల ప్రారంభించారు. జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఆలయ కార్యనిర్వహణాధికారి నటరాజన్ షణ్ముగం, నాయకులు పెద్దు వీరభద్రరావు, పోలాని ఉమా, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న వెనిగండ్ల రాము



బొళ్లపాడులో కేక్ కట్ చేస్తున్న తుమ్మల చౌదరిబాబు

బొళ్లపాడులో కూటమి సంబరాలు

ఘంటసాల : బొళ్లపాడులో కూటమి విజయోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ నేత గొర్రెపాటి వెంకట నరసింహారావు (చంట్టబ్బాయ్) ఆధ్వర్యంలో టీడీపీ జెండా దిమ్మెను ఆవిష్కరించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. భారీ కేక్‌ను కట్ చేశారు. టీడీపీ నేతలు తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, బండి పరాత్పరరావు, అయినపూడి భాను ప్రకాష్, పరిశె చలపతి, గుత్తికొండ వరప్రసాద్, వెనిగళ్ల రామకృష్ణ ప్రసాద్, బెల్లంకొండ అమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కోడూరులో కూటమి విజయోత్సవం

కోడూరు : ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగిందని అవనిగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. కూటమి విజయాన్ని పురస్కరించుకుని శనివారం మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రపటాలను పట్టుకుని జేజేలు పలికారు. ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి, భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. శీలం అశ్విన్ కుమార్, ఉల్లి శేషగిరిరావు, కూరాకుల ప్రసాద్, గోగినేని సోమశేఖరరావు, జరుగు పోతురాజు,పిల్లి మల్లిఖార్జునరావు, కూరాకుల చంద్రశేఖర్, మోర్ల మాణిక్యాలరావు, బొడ్డు వెంకన్న, వేముపల్లి రాజేష్, కడవకొల్లు నాంచారయ్య, అప్పికట్ల రవీంద్ర, అద్దంకి పాండురంగారావు, దేవనబోయిన వెంకటేశ్వరరావు, బొలిశెట్టి విఠల్ రావు, కోట రాంబాబు, కొప్పనాతి సత్యనారాయణరావు, ఉప్పాల పోతురాజు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



యండపల్లి వద్ద వంతెన పనులను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

యండపల్లి వంతెన పనుల పరిశీలన

కృత్తివెన్ను : యండపల్లి గ్రామం వద్ద బంటుమిల్లి మెయిన్ కెనాల్‌పై జరుగుతున్న వంతెన నిర్మాణ పనులను జనసేన నా యకులు శనివారం పరిశీలించారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి చొరవతో రూ. 75 లక్షలు విడుదల చేశారన్నారు. వంతెన నిర్మాణానికి గుత్తేదారులు ముందుకు రాకపోతే ప్రత్యేక శ్రద్ధ చూపి, వ్యక్తిగత హామీతో గుత్తేదారులను కూడా తీసుకొచ్చి పనులు చేయిస్తున్నారన్నారు. వంతెన నిర్మాణం పూర్తయితే గాంధీనగరం, యండపల్లి, చెరుకుమిల్లి గ్రామాల ప్రజలకు, రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. త్వరలోనే ఎంపీ బాలశౌరి వంతెనను ప్రారంభిస్తారని వివరించారు. జనసేన అధ్యక్షుడు పాశం నాగమల్లేశ్వరరావు, రామాంజనేయులు, రాంబాబు, బాబి, నరేష్, మణికంఠ పాల్గొన్నారు.

వైసీపీ పాలనలోనే పోలీసు రాజ్యం : టీడీపీ

మచిలీపట్నం టౌన్ : పాలనను పోలీసు రాజ్యం చేసింది వైసీపీ ఎమ్మెల్యేలేనని టీడీపీ కార్పొ రేటర్ చిత్తజల్లు నాగరాము, టీడీపీ నాయకులు పి.వి. ఫణికుమార్, బత్తిన దాసు పేర్కొన్నారు. శనివారం టీడీపీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో పోలీసులను విధులు నిర్వహించకుండా అడ్డుకున్నది వైసీపీ ఎమ్మెల్యేలేనన్నారు. టీడీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపించిన సంగతులు మరచిపోయారన్నారు. ఇప్పుడు టీడీపీ పాలకులపై ఆరోపణలు చేయడం తగదన్నారు.

శీలం వీర రాఘవయ్యకు ఘన నివాళి

ఘంటసాల : దివిసీమ అభివృద్ధిలో శీలం వీరరాఘవయ్య సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శీలంవారిపాలెంలో శీలం వీరరాఘవయ్య 102వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బుద్ధప్రసాద్ పూల మాల వేసి నివాళులర్పించారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ శీలం వీరరాఘవయ్య పులిగడ్డ ఆక్విడెక్ట్, కరకట్ట, అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల నిర్మాణాలకు సమర్థవంతంగా పనిచేశారన్నారు. శీలం దివాకరరావు, శీలం రాధాకృష్ణమూర్తి, నియోజకవర్గ యువ నాయకుడు మండలి వెంకట్రామ్, బుద్ధప్రసాద్ అల్లుడు శీలం అశ్విన్, కుటుంబసభ్యులు, శ్రీకాకుళం, తెలుగురావుపాలెం, పాపవినాశనం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్‌కు యూటీఎఫ్ సత్కారం

అవనిగడ్డ : నూతన ప్రభుత్వం ఉపాధ్యాయుల ఆకాంక్షలు నెరవేర్చాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.కనకారావు కోరారు. శనివారం యూటీఎఫ్ నాయకులు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. ఎన్డీఏ ప్రభుత్వం తమ సమస్యలు తీర్చాలని కోరారు. రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు శనివారం బుద్ధప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. జనసేన మండల అధ్యక్షులు గుడివాక శేషబాబు, మండలి వెంకట్రామ్, రాధారంగా మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ తలుపులు

అర్ధరాత్రి తెరిచి ఉన్నాయని ఫిర్యాదు

కోడూరు : కోడూరు పీఏసీఎస్ తలుపులు అర్ధరాత్రి తెరిచి ఉన్నాయనిమండల జనసేన నాయకులు కోడూరు పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ ఛైర్మన్లు, డైరెక్టర్లు రాజీనామా పత్రాలు తెప్పించుకోవాలని, సంబంధిత శాఖాధికారులను రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించిన నేపథ్యంలో శుక్రవారం రాత్రి పీఏసీఎస్ తలుపులు తెరిచి ఉండటంపై అనుమానం ఉందని జనసేన నేతలు ఎస్సై శిరీషకు ఫిర్యాదు చేశారు. మర్రె గంగయ్య, పూతబోయిన కరుణ కుమార్, కొండవీటి సునీత, కోట రాంబాబు, కడవకొల్లు మల్లిఖార్జునరావు, పూతబోయిన లక్ష్మణరావు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పునరుద్ధరించాలి

మచిలీపట్నం టౌన్ : బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పునరుద్ధరించేందుకు సహకరించాలని బందరు ఎమ్మెల్యే కొల్లు రవీంద్రను బ్రాహ్మణ సంఘాల నాయకులు కోరారు. శనివారం కొల్లు రవీంద్రను లొల్లా కుటుంబ శాస్త్రి, పి.వి. ఫణికుమార్ తదితరులు కలసి వినతిపత్రం సమర్పించారు.

అవనిగడ్డ, గుడ్లవల్లేరులో అన్నదానం

అవనిగడ్డ రూరల్ : డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శనివారం కరెంట్ వీరయ్య జ్ఞాపకార్థం వారి మను మడు చింటూ ఆర్థిక సహకారంతో 200 మంది పేదలకు అన్నదానం నిర్వహించినట్లు నిర్వాహకులు గరికపాటి రామ్, వివేక్ తెలిపారు. **గుడ్లవల్లేరు:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాసాని సముద్రుడు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు, యోగిత ఫౌండేషన్ సౌజన్యంతో అన్నదానం చేశారు. వై.పి.సి ప్రసాద్, కాసాని సీతామహాలక్ష్మి, వెంకట సుబ్బారావు చౌదరి, సూరపనేని పరంధామయ్య, పొట్లూరి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీలో ఎడ్‌సెట్ ప్రశాంతం

పెడన రూరల్ : వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎడ్‌సెట్ ప్రశాంతం జరిగింది. పరీక్షకు 99 మందికి 76 మంది హాజరైనట్లు నిర్వాహకులు పి. అశోక్ కుమార్ తెలిపారు.